ఘనంగా బాలల దినోత్సవం

ఖమ్మం నగరంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ నాయకుల వేషధారణలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. పలు పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులే టీచర్లుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. – నమస్తే నెట్‌వర్క్

రఘునాథపాలెం: బ్లూమింగ్‌మైండ్స్‌లో..

వైరా టౌన్: బాలల దినోత్సవంలో పాల్గొన్న చిన్నారులు

ఖమ్మం రూరల్ : మంగళగూడెంలో విద్యార్థులకు కిట్స్ అందజేస్తున్న దాతలు

ఖమ్మం ఎడ్యుకేషన్ : న్యూవిజన్ స్కూల్‌లో..

ఖమ్మం ఎడ్యుకేషన్ : రెజోనెన్స్ శ్రీనగర్‌లో..

ఖమ్మం ఎడ్యుకేషన్ :స్మార్ట్‌కిడ్జ్ స్కూల్‌లో..

ఖమ్మం ఎడ్యుకేషన్ : న్యూఇరాలో..

ఖమ్మం ఎడ్యుకేషన్ : గీతాంజలి స్కూల్‌లో..

ఖమ్మం ఎడ్యుకేషన్ : సర్వజ్ఞ స్కూల్‌లో..

ఖమ్మం ఎడ్యుకేషన్ : శ్రీచైతన్యలో..

ఖమ్మం ఎడ్యుకేషన్ : త్రివేణిలో..

కొణిజర్ల: ఎంజేపీలో బాలల దినోత్సవం

వధూవరులను ఆశీర్వదించిన నామా దంపతులు

వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎంపీ నామా దంపతులు

ఖమ్మం, నవంబర్ 14 : హైదరాబాద్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం రాత్రి జరిగిన ఖమ్మం శ్రీ కవిత విద్యాసంస్థల అధినేత పారుపల్లి ఉషాకిరణ్‌కుమార్, విజయలక్ష్మి దంపతుల కుమార్తె శ్రీ కవిత, మోనిష్‌ల వివాహం జరిగింది. దీనికి బీఆర్ఎస్ నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, ఆయన సతీమణి చిన్నమ్మ, నామా కృష్ణయ్య దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

అయ్యప్పల శరణు ఘోష

కూసుమంచి, నవంబర్ 14: కూసుమంచిలో సుమారు 100 మంది అయ్యప్ప భక్తులు బుధవారం అర్ధరాత్రి వరకు జరిగిన పడి పూజ మాలధారుల శరణు ఘోషతో మార్మోగింది. సూర్యాపేట జిల్లా అనంతగిరికి చెందిన ఆర్కెస్ట్రా బృందం సభ్యులు, కూసుమంచి శివరామకృష్ణ భజన భక్త మండలి సభ్యులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ బారి వెంకటమ్మ ఇంటి వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమంలో గురుస్వాములు శ్రీనివాసరెడ్డి, నర్సింహారావు, దిగుట్ల చారి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెన్నా మోహన్, కోనారెడ్డి, అర్వపల్లి వెంకటేశ్వర్లు, శివ, పట్టాభి, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఏసీపీ

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఏసీపీ

కూసుమంచి,(నేలకొండపల్లి), నవంబర్ 14: నేలకొండపల్లి మండలంలోని పత్తి, ధ్యానం కోనుగోలు కేంద్రాలను రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి గురువారం పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కాటాలు వేయాలని, తేమశాతం వంటి వాటి విషయంతోపాటు వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తూ ధాన్యం పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. కూసుమంచి సీఐ సంజీవ్, నేలకొండపల్లి ఎస్సై సంతోష్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా కబడ్డీ పోటీలు

కూసుమంచి, నవంబర్ 14: రాజేశ్వరపురంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా తెలుగు రాష్ట్రాల కబడ్డీ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి 12 తెలంగాణ నుంచి 8 మహిళా కబడ్డీ జట్లు పాల్గొన్నాయి. క్రీడలకు మాజీ సర్పంచ్ దండా పుల్లయ్య ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. పోటీలను తిలకించేందుకు ప్రజలు తరలివచ్చారు. ప్రభుత్వ పాఠశాల పీఈటీలు రెఫరీగా వ్యవహరిస్తున్నారు.

పూర్తి డేటాను స్పష్టంగా సేకరించండి

కూసుమంచి, నవంబర్ 14: ప్రభుత్వం చేపడుతున్న కుల గణన విషయంలో పూర్తి పాదర్శకంగా స్పష్టంగా డేటాను సేకరించాలని పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ నూరుద్దీన్ కోరారు. కూసుమంచి మండలం మల్లేపల్లిలో జరుగుతున్న కుల గణనను గురువారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఏపీఎం సత్యవర్దన్ రాజు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

కార్పొరేషన్‌లో మహిళల కోసం ప్రత్యేక గది

ఖమ్మం, నవంబర్ 14 : ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలో మహిళా ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక హాల్‌ను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ గురువారం ప్రారంభించారు. కార్పొరేషన్ మహిళా ఉద్యోగులు ప్రత్యేకంగా భద్రత కోసం ఓ గదిని ఏర్పాటు చేయాలని కోరిన వెంటనే కార్పొరేషన్ కార్యాలయం మూడో అంతస్తులోని ఒక గదిని కేటాయించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్యక్రమాలు, పాలిచ్చే తల్లులు, ఉపశమనం కోసం క్యారంబోర్డు వంటి ఆటలు ఆడుకోవడానికి ఈ గదిలో ఏర్పాటు చేశామన్నారు. షఫీ ఉల్లా మహమ్మద్, రాధిక, వసుంధర, ఈ మాధవి, జ్యోతి, హసీనా ఉద్యోగులు పాల్గొన్నారు.

108 వాహనంలో ప్రసవం

పెనుబల్లి, నవంబర్ 14 : మండల పరిధిలోని కందిమళ్లబంజర గ్రామానికి చెందిన మాధవి 108లో ప్రసవించింది. గురువారం తెల్లవారుజామున పురిటినొప్పులతో బాధపడుతుండటంతో కుటుంబసభ్యుల సమాచారం మేరకు 108 అంబులెన్స్‌లో పెనుబల్లి ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో బిడ్డకు జన్మనిచ్చింది. 108 సిబ్బంది, ఆశా కార్యకర్త సహాయంతో మాధవికి సురక్షితంగా నార్మల్ డెలివరీ చేసి హాస్పిటల్‌కు తరలించారు.

రూ.10 వేల వితరణ

పెనుబల్లి, నవంబర్14 : కల్లూరు మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన కోలేటి శివ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. శివ కుటుంబానికి అదే గ్రామానికి చెందిన దేవరపల్లి పట్టాభి రూ.10 వేలు వితరణగా అందించారు. మాజీ ఎంపీటీసీ వేమ కృష్ణ, లచ్చయ్య, నాని సంజీవరావు, యేసు, శివ, నవీన్ పాల్గొన్నారు.

అఖిల భారత సహకార వారోత్సవాలు

ఎర్రుపాలెం, నవంబర్ 14 : ఎర్రుపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, సహకార సంఘం ఉపాధ్యాయులు కడియం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సందేశంలో భారత దేశంలో సహకార సంఘాల బలోపేతమయ్యేలా రైతాంగానికి చేయూతగా ఉండి వారి కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు ఎంతగానో దోహదపడుతున్నారు. ప్రతి రైతు సహకార సంఘాల అన్ని రకాల సేవలను ఉపయోగించుకొని లబ్ధిపొందాలని కోరారు. రైతు సంఘ కార్యదర్శి ఏసుబాబు, కోటేశ్వరరావు, మురళి పాల్గొన్నారు.

తల్లిదండ్రులతో సమావేశం

వేంసూరు, నవంబర్ 14 : వేంసూరు జడ్పీహెచ్ఎస్‌లో బాలల దినోత్సవం సందర్భంగా తల్లిదండ్రులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఏపీసీ చైర్మన్ హుస్సేన్‌బీ, తహసీల్దార్ ఎం.ఎ.రాజు, ఎంఈవో చలంచర్ల వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఎన్ఓఎస్‌సీహెచ్ ల్యాబ్ వారి సౌజన్యంతో 4 లక్షల విలువైన కంప్యూటర్ లాబ్, 12కంప్యూటర్లు, టేబుల్స్ బహూకరించారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కార ప్రదానం

బోనకల్లు, నవంబర్ 14 : మండలంలోని గోవిందాపురం–ఎల్ ఉన్నత పాఠశాలలో మల్లెల సావిత్రిమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రతిభా పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మల్లెల లక్ష్మీనర్సయ్య మాట్లాడుతూ ట్రస్టు ద్వారా పేద విద్యార్థులకు ప్రతిభా పురస్కారం ఎంతగానో ప్రయోజనం చేకూరుతుందన్నారు. పదోతరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిఏటా రూ.20 వేలు అందజేస్తున్నట్లు తెలిపారు.

సమగ్ర సర్వేను పరిశీలించిన తహసీల్దార్

బోనకల్లు, నవంబర్14: మండలంలోని 22 గ్రామాల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టారు. గురువారం బోనకల్లు, రావినూతల, గార్లపాడు, గోవిందాపురం వెళ్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేను తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్ పరిశీలించారు. సర్వేలో కుటుంబ యజమానులు చెప్పిన సమాచారం మాత్రమే ఫారాల్లో పొందుపరిచాలని ఎనిమేనేటర్లకు సూచించారు. తీసుకున్న సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని, ఇతరులకు సమాచారాన్ని తెలియజేయకూడదని అన్నారు.

బాల్యమిత్రుడికి భరోసా

బోనకల్లు, నవంబర్ 14 : మండలంలోని చిరునోముల గ్రామంలో ఇటీవల గుండెపోటుతో వేమ గురుమూర్తి మృతిచెందారు. అతడితో చదువుకున్న 2004 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు గురుమూర్తి కుటుంబానికి గురువారం రూ.10 వేలు అందించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మహిళపై లైంగికదాడి.. కేసు నమోదు

బోనకల్లు, నవంబర్ 14: ఓ మహిళపై లైంగికదాడికి పాల్పడిన ఘటనపై ఎస్సై మధుబాబు గురువారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండలంలోని ఓ గ్రామంలో ఓ మహిళ (30)పై ఈ నెల 11న మధ్యాహ్నం అదే గ్రామానికి చెందిన దర్శికుంట్ల కోటయ్య(60) లైంగికదాడికి పాల్పడి గాయపరిచాడు. ఆమె స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధిత మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రైతు వేదికల్లోనే తేమశాతం నిర్ధారణ పరీక్షలు

తేమశాతం పరిశీలిస్తున్న ఏడీఏ వెంకటేశ్వరరావు

ఖమ్మం రూరల్, నవంబర్ 14: సీసీఐ కేంద్రాలకు పంటను తీసుకొచ్చే రైతుల సౌకర్యార్థం రైతు వేదికల్లోనే తేమశాతం పరీక్షలు చేసుకునే వెసులుబాటు వ్యవసాయ శాఖ కల్పించిందని సీసీఐ కేంద్రాల పర్యవేక్షకుడు, ఖమ్మం డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు కొంగర వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని గుర్రాలపాడు జీఆర్ఆర్, తల్లంపాడులోని సాయి బాలాజీ జిన్నింగ్ మిల్లుల వద్ద ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులు తీసుకొచ్చిన పత్తిపంటలో సీసీఐ, మార్కెట్ కమిటీ సిబ్బందితో కలిసి తేమశాతం నిర్ధారణ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి ఉమానగేష్, ఏఈవోలు ఆదర్శ్, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలి

తిరుమలాయపాలెం, నవంబర్ 14 : రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని మద్దతు ధర పొందాలని కూసుమంచి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు భూక్యా సరిత కోరారు. మండలంలోని మహ్మదాపురంలో గురువారం రైతులతో కలిసి వరిపొలాలను పరిశీలించారు. పత్తి 12 శాతం తేమ లోపు ఉండే విధంగా చేసుకోవాలని వివరించారు. ఏఈవో నవనీత పాల్గొన్నారు.

ప్రియదర్శిని కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

మాట్లాడుతున్న కళాశాల చైర్మన్ నవీన్‌బాబు

ఖమ్మం రూరల్, నవంబర్ 14: మండల కేంద్రం పెద్దతండా పంచాయతీలోని ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ఫ్రెషర్స్ వేడుకలు జరిగాయి. కళాశాల చైర్మన్ కాట్రాపల్లి నవీన్‌బాబు హాజరై మాట్లాడారు. కొత్త విద్యార్థులను స్వాగతించే ఈవెంట్‌గా ఉపయోగపడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతులకు ఉద్యోగ అవకాశాలను కల్పించడమే ప్రధాన లక్ష్యమన్నారు. అనంతరం విద్యారినుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోపాల్, డైరెక్టర్ వెంకటరమణ, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

అధికారులపై దాడిచేసిన వారిని శిక్షించాలి

మామిళ్లగూడెం, నవంబర్ 14 : వికారాబాద్ కలెక్టర్, ఇతర అధికారులపై దాడులు చేసిన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వివిధశాఖల ఉద్యోగ సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర ఉద్యోగ సంఘాల జేఏసీ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మధ్యాహ్నం భోజన సమయంలో వివిధశాఖల అధికారులు, ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు వికారబాద్ జిల్లాలో ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్ ప్రతీక్‌జైన్, వివిధశాఖల జిల్లా అధికారులు, రెవిన్యూ సిబ్బందిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దాడి యావత్ ఉద్యోగ సమాజంపై జరిగిన దాడిగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అనంతరం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌కు వినతిపత్రం అందించారు.

ఎద్దుల పోటీలు ప్రారంభం

కూసుమంచి(నేలకొండపల్లి), నవంబర్ 14: నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్న పోటీల్లో మూడో రోజు ఎద్దుల పోటీలను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాయల మాట్లాడుతూ.. ఒంగోలు జాతి ఎద్దుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని, ఒంగోలు జాతి ఎద్దులు వాటిని కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, దండా ప్రవీణ్, సత్యనారాయణ, బచ్చల కూర నాగరాజు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాల బలోపేతానికి చర్యలు
డీసీసీబీ చైర్మన్ వెంకటేశ్వరరావు

ఖమ్మం వ్యవసాయం, నవంబర్ 14 : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బలోపేతానికి అన్ని చర్యలు తీసుకున్నట్లు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు అన్నారు. 71వ సహకార వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో సహకార జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సహకార బ్యాంకుల వృద్ధిలో సొసైటీల పాత్ర ఎంతో కీలకమన్నారు. మారుమూల గ్రామాల రైతులకు సహకార సంఘాలు అందిస్తున్న సేవలు మరువలేనివన్నారు. సహకార శిక్షణ కేంద్రం వరంగల్ వైస్ ప్రిన్సిపాల్ రాజయ్య, సహకార అధికారులు భూమయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, డీసీసీబీ సీఈవో జీ వసంతరావు, డీఆర్‌వోఎస్‌డీ అవధానుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

డీపీఎస్‌లో ముగిసిన క్రీడలు

విజేతలతో పాఠశాల యాజమాన్యం

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 14: నగరంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న వార్షిక క్రీడల పోటీలు గురువారం ముగిశాయి. పలురకాల పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్కూల్ చైర్మన్ కడారి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ బాలలను భావిభారత పౌరులుగా తీర్చే క్రమంలో ఆ కలలను నెరవేర్చే పాఠశాల డీపీఎస్ అన్నారు. ఇన్‌చార్జి డీఈవో రవికుమార్, ప్రిన్సిపాల్ నిధిరాజ్‌గుప్తా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హాస్పిటళ్ల ఫీజుల దోపిడీపై ఉద్యమిస్తాం..

ఖమ్మం, నవంబర్ 14 : రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడీకి అడ్డు అదుపూ లేకుండా పోతున్నదని ప్రోగ్రెసివ్ యూత్ లీగ్(పీవైఎల్) రాష్ట్ర అధ్యక్షుడు కేఎస్ ప్రదీప్ అన్నారు. గురువారం పీవైఎల్, పీవోడబ్ల్యూ సంఘాల ముఖ్యుల సమావేశం ఖమ్మం నగరంలోని రామ నరసయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటల్ ఫీజుల దోపిడీ మూలంగా 3 నుంచి 4శాతం ప్రజలు పేదలుగా మారుతున్నారని జాతీయ కుటుంబ ఆరోగ్య సంస్థ సర్వేలో తెలిపిందన్నారు. టెస్టుల పేరుతో, మందుల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని, హెల్త్ ఇన్స్యూరెన్స్‌లో అవకతవకలు జరుగుతున్నాయని దీనిపై ప్రభుత్వం విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలన్నారు. జై.ప్రేమ్‌సింగ్, ఎన్‌వీ రాకేష్, పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి, టి.ఝాన్సీ మామిడాల వెంకటేష్, చందు, అశోక్ పాల్గొన్నారు.

డీఎంహెచ్‌వోను కలిసిన ఉద్యోగ నేతలు

ఖమ్మం సిటీ, నవంబర్ 14: ఖమ్మం జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కళావతిబాయిని గురువారం మహబూబాబాద్ జిల్లా ఉద్యోగ సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ఐడీవోసీలోని డీఎంహెచ్‌వో చాంబర్‌లో ఆమెకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జాక్ మహబూబాబాద్ చైర్మన్ వడ్డెబోయిన శ్రీనివాస్, సెక్రెటరీ కే ప్రసాద్, పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్.రంజిత్, ఎంపీవోల సంఘం అధ్యక్షుడు సోమ్లా నాయక్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
CHANGE OF NAME
★I, CHEVA SRINIVASA RAO CHANGED MY NAME AS CHAVA SRINIVASA RAO S/O. CHAVA SUBBA RAO, R/O. H NO. 9-1-10/2, BANK COLONY, ODDUGUDEM, PALWANCHA- 507115, BK DIST, TG.
Kmm
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

వైరారూరల్, నవంబర్ 14: రైతులు కొనుగోలు కేంద్రాను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం అందించే బోనస్‌ను పొందాలని తహసీల్దార్ కేవీ శ్రీనివాస్ సూచించారు. గురువారం మండలంలోని దాచాపురం గ్రామంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏవో మయాన్ మంజుఖాన్‌తో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆనంతరం ధాన్యం తేమ శాతం, కొనుగోలు రిజిస్ట్రార్లు పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈవో సైదులు, రైతులు రామిశేషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

ఖమ్మం,నవంబర్ 14 : ఖమ్మం డిపో పరిధిలో గల ఆర్‌టీసీ బస్సులకు సంబంధించి ఏమైనా సమస్యలు, సలహాలు, సూచనలు తెలియజేయడానికి శుక్రవారం సాయంత్రం 4 నుంచి 5గంటల వరకు 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్‌టీసీ ఖమ్మం డిపో మేనేజర్ దినేష్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు పైన పేర్కొన్న సమయంలో 9959225958 నెంబర్‌కు ఫోన్ చేయాలని పేర్కొన్నారు.

సత్తుపల్లి, నవంబర్ 14: సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం ప్రోగ్రాం ఉంటుందని డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు 9959225962 నెంబర్‌కు ఫోన్ చేసి సమస్యలు తెలియజేయవచ్చన్నారు.

గ్రామ పంచాయతీ వర్కర్ల వినతి

రఘునాథపాలెం, నవంబర్ 14 : దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో పంచాయితీరాజ్ గ్రామీణ అభివృద్ధిశాఖ కమిషనర్ సృజనకు వినతిపత్రం అందజేశారు. జీపీ వర్కర్ల జీతాలు తక్షణం విడుదల చేయాలన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటరాజ్యం, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలపై ఐఎన్‌టీయూసీ నాయకుల వినతి

సత్తుపల్లిటౌన్, నవంబర్ 14: సత్తుపల్లి పట్టణంలోని జేవీఆర్ సీహెచ్‌పీలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై ఐఎన్‌టీయూసీ నాయకులు త్యాగరజన్ కొత్తగూడెం ఏరియాలో వైస్ ప్రెసిడెంట్ రజాక్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి ప్రతి నెలా జీతం ఇప్పించాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులతో పాటుగా కుటుంబ సభ్యులుగా వైద్య సదుపాయం కల్పించాలని తదితర సమస్యలతో వినతిపత్రం అందజేశారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

కారేపల్లి, నవంబర్ 14: నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు గ్రామపంచాయతీ కార్మికులు గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో కొమరయ్య, ఆదెర్ల గౌతమ్, సుక్యా,బ్రహ్మం పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌ను కలిసిన వ్యాపారులు

ఖమ్మం వ్యవసాయం, నవంబర్ 14 : ఇటీవల జిల్లా అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన పీ శ్రీనివాసరెడ్డిని వర్తకసంఘం వ్యాపారులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో వర్తక సంఘం అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించారు.

ఎస్‌బీఐటీతో హనీవెల్ ఒప్పందం

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 14 : నగరంలోని ఎస్‌బీఐటీ అటానమస్ కళాశాల ప్రముఖ అంతర్జాతీయ సంస్థ హనీవెల్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గురువారం ఐసీటీ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్రిడ్జ్ సదస్సులో ఈ మేరకు ఒప్పంద పత్రాన్ని అందుకున్నారు. ఎంఓయూ ద్వారా అత్యాధునిక కోర్సులపై తమ విద్యార్థులకు శిక్షణను అందిస్తారన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ జీ ధాత్రి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 14: జిల్లా గ్రంథాలయాలు విద్యార్థులు, యువత, ప్రజలకు విజ్ఞాన బాండాగారాలని మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. గురువారం జిల్లా గ్రంథాలయ వారోత్సవ కార్యక్రమాలను జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ప్రారంభించారు. ఈ నెల 14 నుంచి 19వ తేదీ వరకు చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు వ్యాసరచన, పాటలు, ముగ్గుల పోటీలు, పుస్తక ప్రదర్శన జరుగుతుందన్నారు. 20వ తేదీన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంతో ముగుస్తుందన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సెక్రటరీ అర్జున్, సంస్థ అధ్యక్షుడు కేవీఎస్ఎల్ఎన్ రాజు, కార్యదర్శి ఎండీ ఇమామ్, సిబ్బంది కనకవల్లి, భాస్కర్, అఖిల్, బాబు, రవిబాబు, లలితకుమారి, శ్రీనివాస్, రోహిత్ పాల్గొన్నారు.

కొణిజర్ల, నవంబర్ 14: మండలంలోని తనికెళ్లలో గల తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను కళాశాల ప్రిన్సిపాల్ డీ శ్రీవాణి ప్రారంభించారు. కళాశాలలో క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు లైబ్రేరియన్ పీ మమత, రాజరాజేశ్వరి తెలిపారు. కార్యక్రమంల